క్లుప్తంగా

ముత్తారంలో ఘనంగా సీతారాముల కల్యాణం



అమ్మవారి మంగళసూత్రం చూపిస్తున్న అర్చకుడు

ముదిగొండ: రెండో భద్రాద్రిగా పేరొందిన మండలంలోని ముత్తారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో గురువారం రాత్రి సీతారాముల కల్యాణం వైభవోపేతంగా సాగింది. ఎక్కడా లేనివిధంగా ఈ ఆలయంలో శ్రీరామనవమి రోజున సాయంత్రం కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు ఆలయ సమీపంలోని మండపంలో అర్చకులు బొర్రా వాసుదేవాచార్యులు, బొర్రా శ్రీనివాసచార్యులు కల్యాణ క్రతువును నిర్వహించగా పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మండలంలోని ముత్తారం, కోదండరాంపురం, వనంవారి కిష్టాపురం, కమలాపురం, అమ్మపేట, వల్లాపురం గ్రామాలతో పాటు వివిధ గ్రామాల భక్తులు తరలివచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఆర్వో వనం జ్వాలానరసింహారావు, శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్‌పర్సన్ వనం ఇందిర, ఈఓ నారాయణచార్యులు, సర్పంచ్ రమాదేవితో పాటు వనం వెంకటనాగేశ్వరరావు, పరుచూరి ప్రసాదరావు, తుపాకుల యలగొండస్వామి, పాల్గొన్నారు.

కల్యాణానికి వెండి ఆభరణాలు బహుకరణ



వెండి ఆభరణాలు సమర్పిస్తున్న భక్తులు

తల్లాడ: మండలంలో గురువారం సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తల్లాడ, బిల్లుపాడు గ్రామాల్లో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు. నూతనకల్ రామ లక్ష్మణ వేంకటేశ్వర ఆలయంలో స్వామి వారికి గ్రామానికి చెందిన చెరుకూరి గోపాల్‌రావు, కుటుంబరావు, వెంకటేశ్వరరావులు రూ.80 వేల విలువైన వెండి ఆభరణాలను బహుకరంచారు. తల్లాడ వేంకటేశ్వర దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రాములోరి కళ్యాణానికి ముస్లిం మతానికి చెందిన షేక్ ఈసూబ్ కుటుంభం తలంబ్రాలు సమర్పించి మత సామరస్యాన్ని చాటుకుంది.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సీఐటీయూ మండల కన్వీనర్ రాజేశ్వరరావు

పెనుబల్లి : పేదలు, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఢిల్లీలో ఏప్రిల్ 5న జరిగే చలోఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ తాండ్ర రాజేశ్వరరావు కోరారు. గురువారం సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిక సంఖ్యలో ప్రజలు హాజరై మహాసభను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు చలమాల విఠల్‌రావు, నలమల ప్రతాప్, బాజీ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'సాక్షి' స్పెల్ బీలో రాష్ట్రస్థాయికి ఎంపిక



యాసిన



సంజన

మధిర: 'సాక్షి'స్పెల్ బీ పోటీల్లో జిల్లా స్థాయిలో సత్తా చాటిన మధిరలోని శ్రీనిధి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈమేరకు షేక్ యాసిన, డి.సంజన ఎంపిక కాగా, కరస్పాండెంట్ బి.అంజనబాబు, ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, డైరెక్టర్ చందు, ఉపాధ్యాయులు అభినందించారు.

బీఆర్ఎస్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

సత్తుపల్లిరూరల్: ఏప్రిల్ 2న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో గంగారం వాసుగార్డెన్స్‌లో జరగనున్న మొదటి విడత బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి గ్రామంలోని అందరిని ఆహ్వానించాలని కోరుతూ ఆహ్వాన పత్రికలను గురువారం తాళ్లమడ పార్టీ గ్రామ నాయకత్వానికి అందించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ వాసు,నాయకులు శ్రీనివాసరావు, శంకర్‌రావు, హరికృష్ణారెడ్డి ఉన్నారు.

చికిత్స పొందుతున్న పూజారి మృతి

బోనకల్: మండలంలోని చిరునోముల గ్రామంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పూజారి శ్రీనివాసచారి(60) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. అతడికి భార్య ఉంది. పిల్లలు లేరు.

వైభవంగా రాములోరి కల్యాణం



మధిర: లడక బజారులో స్వామివారి కల్యాణంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో ఉన్నటువంటి సీతారామచంద్రస్వామి దేవాలయాల్లో గురువారం సీతారాముల కల్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా సీతారాములకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అర్చకులు కల్యాణం నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో భాగంగా స్వామివారికి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. శ్రీరామనామ స్మరణతో మర్మోగాయి. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయాల వద్ద చలువ పందిళ్లు, షామియానాలు ఏర్పాటు చేశారు. అనంతరం పలు దేవాలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

\- సాక్షి నెట్‌వర్క్



తల్లాడ : సీతారాముల విగ్రహాల పల్లకీతో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, భక్తులు



ముదిగొండ: అమ్మవారి మంగళసూత్రం చూపిస్తున్న అర్చకుడు వంశీ శర్మ



సత్తుపల్లిరూరల్: శ్రీకృష్ణమందిరంలో రాములోరి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



వైరారూరల్: ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాములు నాయక్



ఎర్రుపాలెం: చొప్పకట్లపాలెంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు చంద్రశేఖర్



పెనుబల్లి : పెనుబల్లిలో సీతారామచంద్రస్వామి శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



కారేపల్లి: అప్పాయిగూడెం రామాలయంలో..



కొణిజర్ల: కోదండ రామాలయంలో..



కల్లూరు: దాసాంజనేయస్వామి దేవాలయంలో..



ఏన్కూరులో..



బోనకల్: ముష్టికుంట్లలో..



వైరారూరల్: మంగళసూత్రం చూపుతున్న అర్చకుడు



సత్తుపల్లిటౌన్: శ్రీకోదండ రామాలయంలో శ్రీసీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



కొణిజర్ల: ఆంజనేయస్వామి దేవాలయంలో..



చింతకాని: మత్కేపల్లిలోని రామాలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



కారేపల్లి: ఎర్రబోడు సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో..

బోద నివారణపై ప్రత్యేక దృష్టి

సత్తుపల్లిటౌన్: బోద వ్యాధి నివారణపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా తగిన చర్యలకు శ్రీకారం చుట్టింది. దారం వంటి పురుగుల వల్ల ఈ వ్యాధి సోకుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. ఈ వ్యాధి తొలి దశలో ఎటువంటి లక్షణాలు కనిపించవని, అయితే సంక్రమిత శరీర భాగాలలో మంట, ఎర్రబారటం, జ్వరం వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పలు ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో బుధవారం రాత్రి ఎంపిక చేసిన ప్రాంతాలలో 300 మందికి పైగా స్థానికుల నుంచి రక్తనమూనాలను సేకరించారు. గంగారం పీహెచ్‌సీ వైద్యులు ఆర్.అవినాష్ ఆధ్వర్యంలో మున్సిపాల్టీలోని రాజీవ్ నగర్‌లో ఎల్‌టీ నర్సింహారావు, ఏఎన్‌ఎంలు తాయమ్మ, శాంతిప్రియ, రత్నకుమారి, కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్లు విజయ్, రాజా, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. సేకరించిన రక్తనమూనాలను ఖమ్మం టీహబ్‌కు పంపించి పరీక్షలు చేయటం జరుగుతుందని గంగారం పీహెచ్‌సీ వైద్యుడు అవినాష్ తెలిపారు. కొత్త కేసులు గుర్తించేందుకు ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు.



రాజీవ్‌నగర్‌లో రక్తనమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

ఏఐసీసీ జిల్లా అధ్యక్షుడు మృతిపై సంతాపం



జెర్మిబాబు (ఫైల్)

కల్లూరు: ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్(ఏఐసీసీ) జిల్లా అధ్యక్షుడు,కల్లూరు శాంతినగర్ ఇమ్మనియోల్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ గొడిపేరు జెర్మిబాబు గురువారం గుండెపోటుతో మృతి చెందారు. గుండె సంబంధిత చికిత్స నిమిత్తం ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కొన్నిరోజుల క్రితం చేరారు. అక్కడే గుండెపోటు రావడంతో మృతి చెందాడు. ఈమేరకు జెర్మిబాబు మృతిపై సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సంతాపం ప్రకటించారు. అలాగే, ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, క్రైస్తవ సంఘాలు, బీఆర్ఎస్ నాయకులు పి.ఎనోష్‌కుమార్, సుదర్శనం, గుర్రాల సత్యానందం, కిరణ్‌కుమార్, సంజీవరావు, టి.నిర్మల్‌కుమార్, ధర్నాశి బాలరాజు, దాసరి డేవిడ్‌రాజు, దయాకర్, జ్యోతి, అబ్రహం లింకన్, ఇజ్రాయెల్, పాలెపు రామారావు, డాక్టర్ లక్కినేని రఘు, కాటమనేని వెంకటేశ్వరరావు, బోబోలు లక్ష్మణరావు, పెడకంటి రామకృష్ణ, ఇస్మాయిల్, కొరకొప్పు ప్రసాద్, ఉబ్బన వెంకటరత్నం తదితరులు సంతాపం తెలిపారు.

అక్బర్ మృతికి నివాళి..

కొణిజర్ల: మండలంలోని లాలాపురానికి చెందిన షేక్ అక్బర్ గురువారం అకస్మాత్తుగా మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని తెలంగాణ మైనార్టీ ముస్లిం దూదేకుల వృత్తి సంక్షేమ సంఘం నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సిద్దా సాహెబ్, జాతీయ ఇన్‌చార్జ్ షేక్ షకీనా, మైనార్టీ గౌరవ అధ్యక్షురాలు యండీ షర్మిల, కొణిజర్ల మండల సంఘం బాధ్యులు నివాళులు అర్పించారు.

సీపీఎం సీనియర్ నాయకుడు మృతికి..



మాధవరావుకు నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

కారేపల్లి: మండలంలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు వల్లభనేని మాధవరావు (71) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. మాధవరావు మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సర్పంచ్ హలావత్ ఇందిరాజ్యోతి, ఎంపీటీసీ సభ్యుడు వడ్డె అజయ్‌బాబు, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, బానోత్ బన్సీలాల్, మెరుగు సత్యనారాయణ, కె.నాగేశ్వరరావు, కె.నరేంద్ర, రేగళ్ల మంగయ్య, ఎస్‌కే సైదులు, చిన్న సైదులు, ముండ్ల ఏకాంబరం, ఇమ్మడి నర్సయ్య, సురభి కొండలు, తేజావత్ చందర్, ముక్కా సీతారాములు, అన్నారపు కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు అజ్మీర నరేష్, భూక్యా మోహన్‌రావు, మోతీలాల్ తదితరులు ఉన్నారు.

స్వచ్ఛభారత్‌పై సర్పంచ్‌లకు సదస్సు

పెనుబల్లి : స్వచ్ఛభారత్ మిషన్‌పై పెనుబల్లి మండలంలోని 33 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కావూరి మహాలక్ష్మి తెలిపారు. ఈ నెల 31, ఏప్రిల్ 1, 3 తారీకులలో పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. అందరు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని కోరారు.

సాయిబాబా మందిరంలో అన్నదానం



సత్తుపల్లి సాయి మందిరంలో అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు

సత్తుపల్లి: సత్తుపల్లిలోని జేవీఆర్ పార్కు ఎదురుగా గల శ్రీర్డిసాయిబాబా మందిరంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన నాగుబండి కృష్ణారావు, హైమావతి, మురళీ, అరుంధతి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ



తిరునాళ్ల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లి గ్రామంలో శ్రీఅంకమ్మతల్లి ఆలయంలో ఏప్రిల్ 2నుంచి తిరునాళ్ల మహోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఆలయ ప్రాంగణంలో తిరునాళ్ల మహోత్సవాల పోస్టర్లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఏప్రిల్ 2నుంచి 7వరకు తిరునాళ్ల మహోత్సవాలు జరుగుతాయి. ఈ తిరునాళ్లకు సత్తుపల్లి ప్రాంతం నుంచే కాకుండా ఆంధ్రాలోని కృష్ణ, పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరౌతారు. రైతులు తమ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లకు ప్రభలు కట్టుకొని వచ్చి తిరునాళ్లల్లో పాల్గొంటారు. 2వ తేదీ ఉదయం 8 గంటలకు మైలపట్నం, రాత్రి 8 గంటలకు పుట్టబంగారం, 3న ఉదయం 9 గంటలకు జలబిందెలు, రాత్రి 8 గంటలకు పూలకప్పెర, 4న రడకప్పెర, 5న రాత్రి 9 గంటలకు గ్రామ ప్రభబండి ఊరేగింపు, 6న ఉదయం 9 గంటలకు గండదీపాలు రాత్రి నుంచి పెద్దమ తిరునాళ్లు, తెల్లవారుజామున అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం, 7న ఉదయం 9 గంటలకు బద్దెగొర్రె, సాయంత్రం 5 గంటలకు చంద్రపట్నం, రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, తిరునాళ్లు జరుగుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ తిరునాళ్ల మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అంకమ్మతల్లి దర్శనం చేసుకోవాలని కోరారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



బోనకల్: సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న నలమల వెంకటేశ్వరరావు

బోనకల్/ఎర్రుపాలెం/తల్లాడ: బోనకల్ మండలంలోని రాయనపేట గ్రామంలో గురువారం కోటి రూపాయల నిధులతో వేయనున్న సీసీ రోడ్ల నిర్మాణాలకు రైతుబంధు జిల్లా కన్వీనర్ నలమల వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఎర్రుపాలెంలోని భీమవరం గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ రూ.4 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు స్థానిక సర్పంచ్ శీలం జయలక్ష్మి శంకుస్థాపన చేశారు. తల్లాడలోని స్థానిక ఎన్టీఆర్ నగర్‌లో ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలల్లో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ జంగా రవి, సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, మాజీ జెడ్పీటీసీ కొండ, గ్రామ పెద్దలు రోషన్ కుమార్, చందు, నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, నాయకులు కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, నర్సింహారావు, కృష్ణయ్య, నర్సింహారావు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, జోన్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జీవీఆర్, గుండ్ల వెంకటి, తేళ్లూరి రఘు, మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



వెంకటాపురంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ శీలం కవిత

ఎర్రుపాలెం: మండలంలోని వెంకటాపురంలో స్థానిక యూత్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం మండలస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ శీలం కవిత, స్థానిక సర్పంచ్ బొగ్గుల లక్ష్మి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ పోటీలు క్రీడాకారుల్లో సమైక్యతను, మానసిక, దేహదారుఢ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. పలు గ్రామాలకు చెందిన 20 టీమ్‌లు ఈ పోటీల్లో పాల్గొనున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దోమందుల సామేలు, నారాయణపురం సర్పంచ్ బూసిపల్లి వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్లు బొగ్గుల గోవర్దన్‌రెడ్డి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, జమలాపురం ఆలయ ఈఓ కె.జగన్మోహన్‌రావు, తదితరులున్నారు.

అటెన్షన్ ప్లీజ్

మొక్కలకు రక్షణ కరువు

మండలంలోని శంభునిగూడెం నుంచి చిన్నమల్లెల వరకు బీటీ రోడ్డు వెంట మొక్కలు నాటారు. కానీ వాటికి కంచె నాటడం మరిచిపోగా.. నీళ్లు పోయాలనే అంశాన్ని పూర్తిగా విస్మరించారు. దీంతో ప్రస్తుత ఎండలకు ఆ మొక్కల ఆకులన్నీ ఎండిపోయి కేవలం కొమ్మలు మాత్రమే కనిపిస్తున్నాయి. కావున పాలకులు ఇకనైనా మొక్కల రక్షణపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

\- వేంసూరు

ప్రశ్నించాల్సిన అధికారి : రమేష్, ఎంపీడీఓ, వేంసూరు

సెల్ నంబర్ : 94409 06920

